

రవీంద్రనాథ్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి-పెరవలి

స్థానిక సంస్థల ఎంఎల్‌సి కోటాలో వైసిపి అభ్యర్థిగా వంకా రవీంద్రనాథ్ అభ్యర్థత్వం ఖరారైన నేపథ్యంలో ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఆయన ఖండవల్లి అన్నవరప్పాడులో రవళి స్పిన్నింగ్ మిల్లులు ఏర్పాటు చేసి నాలుగువేల మందికి కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారు. పెరవలి లైన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆయన తండ్రి వంక సత్యనారాయణ సిపిఎం ఎంఎల్‌ఎగా అప్పటి పెనుగొండ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశారు. రవీంద్రనాథ్‌ను ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడు, దొడ్డిగర్ల స్వాతి, పసలపూడి భద్రయ్య, ఎంపిపి కె.సీతారామ్‌ప్రసాద్, వైస్ ఎంపిపి వేండ్ర శ్రీనివాస్, కేతా త్రిమూర్తులు, జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్, దవులూరు శ్రీనివాస్, భావన మధు పూర్ణచంద్, గంగోలు శ్రీనివాస్, అరిగెల అరుణకుమారి అభినందించారు.

ఆర్‌టిసి ఉద్యోగులకు రిక్తహస్తం

- 5 నెలలుగా ఓటిల చెల్లింపుల్లేవ్
- డే ఔట్, నైట్ హాల్ట్‌లదీ అంతే
- ఊరట ఇవ్వని విలీనం



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఆర్‌టిసి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రిక్తహస్తం చూపిస్తోంది. ఐదు నెలలుగా ఓవర్ టైమ్ చేస్తున్న వారికి చెల్లింపులు నిలిపివేసింది. టిఎ బిల్లులను చెల్లింపులు చేయటంలేదు. తూర్పు గోదావరి జిల్లాలో అక్షరాలా రూ.2 కోట్ల బకాయిలు ఉన్నట్టు తెలుస్తోంది. రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, గోకవరం మొత్తం నాలుగు డిపోలు ఉన్నాయి. ఈ డిపోల పరిధిలో సుమారు 1030 మంది డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర విభాగాల సిబ్బంది పని చేస్తున్నారు. ఉద్యోగ సంఘాల అంచనాల ప్రకారం ఒకొక్క ఉద్యోగికీ సుమారు రూ.20,000 నుంచి 40,000 వరకూ ఒటి చెల్లించాలి. డ్రైవర్లు, కండక్టర్లకు చాలా ఏళ్లుగా ఓవర్ టైమ్ అమల్లో ఉంది. 240 కిలోమీటర్లు దాటి 8 గంటలు పైబడి పనిచేసిన కాలాన్ని ఓవర్ టైమ్‌గా పరిగణిస్తారు. దీనికి అదనంగా జీతం అందించాలి. సాధారణంగా సుదూర ప్రాంత సర్వీసులకే ఒటి వర్తిస్తుంది. విశాఖపట్నం, విజయవాడ, భద్రాచలం తదితర ప్రాంతాలకు వెళ్లే వారు షెడ్యూల్ టైమ్ కంటే అదనంగా పనిచేయాల్సి ఉంటుంది. ఒటి చేయాల్సిన సర్వీసులు జిల్లాలో సుమారు 30 వరకూ ఉన్నాయి. ఈ సర్వీసులకు వెళుతున్న డ్రైవర్, కండక్టర్‌కు ఒటి తప్పనిసరి. అలాగే డేఅవుట్, నైట్ అవుట్ డ్యూటీలు చేస్తున్న వారికి అదనంగా అలవెన్స్ అందించాలి. నైట్ హాల్ట్ చేసిన డ్రైవర్, కండక్టర్‌కు రూ.90 చొప్పున అదనంగా అందించాలి.

ఒకవైపు సిబ్బంది కొరత, మరో వైపు పని ఒత్తిడి

జిల్లాలో రాజమహేంద్రవరం, నిడదవోలు, గోకవరం, కొవ్వూరు ఆర్‌టిసి డిపోలు ఉన్నాయి. ఈ నాలుగు డిపోల నుంచి అంతర్ రాష్ట్ర, జిల్లా సర్వీసులతో పాటు గ్రామీణ సర్వీసులు నడుస్తున్నాయి. మొత్తం 306 బస్సులు సేవలందిస్తున్నాయి. సుమారు 70 గ్రామీణ సర్వీసులు నడుస్తున్నాయి. సాధారణంగా సుపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులు రెండు రోజులకు సగటున 1,500 కిలోమీటర్లు వరకూ తిరుగుతాయి. విజయవాడ, భద్రాచలం, విశాఖపట్నం సర్వీసు బస్సులు నెలకు 20 వేల కిలోమీటర్లపైగా ప్రయాణిస్తాయి. గ్రామీణ సర్వీసులు రోజుకు సగటున 300 కిలోమీటర్ల మేర తిరుగుతాయి. 2012 నుంచి కొత్త నియామకాలు లేవు. అన్నీ కాంట్రాక్ట్ ప్రతిపాదికనే భర్తీ చేస్తున్నారు. ముఖ్యంగా గ్యారేజీల్లో కూడా 40 శాతం వరకూ కాంట్రాక్ట్ సిబ్బందే పనిచేస్తున్నారు. వారికి జీతాలు అంతంత మాత్రమే. గ్యారేజీలో నిపుణులైన మెకానిక్‌లు లేకపోవడం, విడి పరికరాలు సరఫరా జరగకపోవడంతో మరమ్మతు పనులు సక్రమంగా జరగడం లేదు. వాస్తవానికి ఒక్కో బస్సుకు డ్రైవరు, కండక్టర్, గ్యారేజీ మెకానిక్‌లు కలుపుకొని ఐదుగురు బాధ్యులుగా ఉండాలి. కానీ బస్సులు నిష్పత్తిని తీసుకుంటే ఒకరు కూడా లేని పరిస్థితి. సిబ్బంది కొరత కారణంగా ఉన్న వారిపై పనిభారం పడుతోంది. 8 గంటలు డ్యూటీ చేయాల్సి ఉన్నా. 12 గంటలు చేయిస్తున్నారని యూనియన్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు గ్యారేజీలో బస్సు అప్పగించేటప్పుడు డ్రైవరు ఏవైనా లోపాలుంటే లాగ్ బుక్‌లో రిజిస్టర్ చేస్తారు. వాటిని రాత్రికి మెకానిక్‌లు సరి చేయాలి. ఉదయానికే బస్సును సిద్ధం చేయాలి.కానీ డిపోల్లో మెకానిక్‌లు లేకపోవడం పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఈ విధానం సక్రమంగా అమలు కావడంలేదు. ఆ ప్రభావం కూడా బస్సులపై పడుతోంది.

ఊరట ఇవ్వని విలీనం

గతేడాది జనవరి 1న ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. దీంతో తామంతా ప్రభుత్వ ఉద్యోగులుగా మారామని కార్మికులు సంబరపడ్డారు. ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లిస్తుందని ఆశించారు. కార్పొరేషన్‌లో ఉన్నప్పుడు ఇచ్చిన అలవెన్స్‌లు, రాయితీలను ప్రభుత్వం నిలిపివేసింది. ప్రభుత్వంలో విలీనం తరువాత ఉద్యోగులుగానే పరిగణిస్తామని.. అలాంటప్పుడు రాయితీలు, అలవెన్స్‌లు ఇవ్వలేమన్న విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం అయిన సమయంలోనే ప్రభుత్వం ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేసింది. దీంతో జీతాలు పెరిగాయి. కానీ ఆర్‌టిసి ఉద్యోగుల జీతాలు మాత్రం పెంచలేదు. అప్పట్లో సాంకేతిక కారణాలు చూపుతూ తాత్సారం చేశారు. దీంతో ఆర్‌టిసి ఉద్యోగులు ఆందోళనబాట పట్టారు. దీంతో గతేడాది జూన్ 6న పిఆర్‌సి అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గతేడాది జూలై నెల నుంచి పెరిగిన వేతనాలు ఇస్తారని ఉద్యోగులు ఆశించారు. కానీ ఉద్యోగులకు మొండిచేయి చూపారు. దీనికి సాంకేతిక కారణాలను సాకుగా చూపారు. అప్పటివరకూ ఆర్‌టిసిలో జీతాల చెల్లింపునకు ఒరాకిల్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించేవారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం సిఎఫ్ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లిస్తున్నారు. దీంతో ఈ రెండుసాఫ్ట్‌వేర్‌లు లింక్ చేయడం కుదరదని అధికారులు తేల్చారు. జీతాల పెంపు ఉత్తర్వులు వచ్చిన రెండు నెలల అనంతరం.. సెప్టెంబరు నుంచి సిఎఫ్ఎంఎస్ ద్వారా జీతాలు చెల్లించడం ప్రారంభించారు. పెరిగిన వేతనాలు అందిస్తున్నారు.. కానీ ఓటీ, ఇతరత్రా అలవెన్స్‌లు మాత్రం నిలిపివేశారు. గత ఆరు నెలలుగా ఇటువంటి చెల్లింపుల ఊసేలేదు.

తక్షణమే బకాయిలు చెల్లించాలి

ఐదు నెలలుగా ఆర్‌టిసి ఉద్యోగులకు ఒటి, డేఅవుట్, నైట్ హాల్ట్ అలవెన్సులు లేవు. ఒటిలతోనే చాలా మందికి ఆర్థిక అవసరాలు తీరేది. ఫిట్మెంట్ 25 శాతం నుంచి 23 శాతానికి తగ్గించారు. వేతన బకాయిలు సైతం చెల్లించలేదు. ఈ పాటికే ఉన్న రోజువారీ భత్యాలు తగ్గించారు. 5 ఏళ్లుగా లీవ్ ఎన్‌కాష్‌మెంట్ లేదు. ప్రభుత్వంలో విలీనంతో సంబరపడ్డాం. కానీ కార్పొరేషన్లో ఉన్నప్పుడు ఉన్న సౌకర్యాలు, అలవెన్సులకు కోత విధించడం అన్యాయం. రద్దు చేసిన సంక్షేమ సౌకర్యాలు, ఆర్‌టిసి వైద్యం, ఆర్‌టిసి ఉద్యోగులకు ఆర్థిక భరోసా కల్పించాలి. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. కొత్త బస్‌లు వేయాలి.

సిహెచ్.సుందరయ్య, రాష్ట్ర అధ్యక్షులు,
ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్.

వైసిపి ఎంఎల్‌సి అభ్యర్థుల ఖరారు

- స్థానిక సంస్థల కోటా నుంచి కుడుపూడి సూర్యనారాయణ
- గవర్నర్ కోటాలో కాకినాడకు చెందిన కర్రి పద్మశ్రీ
- ఎంఎల్‌ఎ కోటా నుంచి బొమ్మి ఇజ్రాయిల్ ఎంపిక



కర్రి పద్మశ్రీ



కుడిపూడి సూర్యనారాయణరావు



బొమ్మి ఇజ్రాయిల్

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

స్థానిక సంస్థలు, ఎంఎల్ఎ, గవర్నర్ కోటాల ఎంఎల్‌సి అభ్యర్థుల పేర్లను అధికార వైసిపి సోమవారం ప్రకటించింది. మొత్తం 18 ఎంఎల్‌సి స్థానాల్లో అభ్యర్థుల పేర్లను ప్రకటించగా వీరిలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి ముగ్గురికి అవకాశం దక్కింది. స్థానిక సంస్థల కోటా నుంచి బిసి సామాజిక వర్గానికి చెందిన అమలాపురం పట్టణం సూర్యనగర్‌లో నివాస ముంటున్న కుడిపూడి సూర్యనారాయణరావును అభ్యర్థిగా ఖరారు చేశారు. ఎంఎ, బిఎల్ చదివిన సూర్యనారాయణరావు విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో విద్యార్థి సంఘం నాయకుడుగా పనిచేశారు. అమలాపురం కోర్టులో న్యాయవాదిగా, బార్ అసోషియేషన్ అధ్యక్షునిగా సేవలందించారు. ఆయన తండ్రి గోపాలకృష్ణ గోఖలే పోలీసు ఉన్నతాధికారిగా సేవలు అందించారు. భార్య డాక్టర్ విజయ వైద్య శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. ఆయన ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు కన్వీనర్‌గా ఉన్నారు. టిడిపి హయాంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పనిచేశారు. గతంలో బిఎస్‌పి, ప్రజారాజ్యం పార్టీల తరుపున అమలాపురం స్థానం నుంచి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు.కొంతకాలం బిజెపిలో పని చేసి అనంతరం వైసిపిలో చేరారు. గవర్నర్ కోటాలో రాష్ట్రంలో ఇద్దరికి అవకాశం దక్కింది. వీరిలో కాకినాడ జగన్నాయకపూర్ ప్రాంతానికి చెందిన కర్రి పద్మశ్రీ ఉన్నారు. మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన ఆమె ఇటీవలే వైసిపిలో చేరారు. ఆమె భర్త కర్రి నారాయణరావు వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఆమె జాతీయ మత్స్యకార మహిళా అధ్యక్షురాలుగా, అలాగే రాష్ట్ర మత్స్యకార సంక్షేమ సమితి మహిళా అధ్యక్షురాలిగా పని చేస్తున్నారు. ఎంఎల్‌ఎల కోటా నుంచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గ్రామానికి చెందిన బొమ్మి ఇజ్రాయిల్ పేరును ఖరారు చేశారు. ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన ఆయన గతంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకునిగా పని చేశారు. 2020లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గోడి గ్రామం నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. ఎన్నికలు లేకుండా పదవి పొందే అవకాశం రావడంతో ఎంఎల్‌సి పదవుల కోసం అనేకమంది పోటీపడి భంగపడ్డారు. ఈ ఏడాది ఎంఎల్‌సిగా ఎన్నికైతే 2029 వరకు వారు ఆ పదవిలో కొనసాగే అవకాశముంది. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ఆరేళ్లపాటు ఎంఎల్‌సి పదవిలో కొనసాగవచ్చు. ఈ నేపథ్యంలోనే పలువురు సీనియర్ నేతలు వీటి కోసం పోటీ పడి నిరాశ చెందారు.

పోలవరం ప్రాజెక్టుతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు రాజమహేంద్రవరం నుంచి పార్టీ రాష్ట్ర బందం సోమవారం బయల్దేరింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే వరకు సిపిఐ విశ్రమించదన్నారు. బిజెపి రాష్ట్ర నేతలకు సిగ్గు ఉంటే పోలవరం నిధులపై కోసం ఉద్యమించాలన్నారు. రూ.2,900 కోట్ల నిధులు మంజూరు చేయకపోతే బిజెపి చరిత్ర హీనురాలిగా మిగిపోతుందన్నారు. రైతు సంఘం జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులను గాలికి వదిలేస్తారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ మూర్తి, పార్టీ అగ్ర నాయకులు అక్కినేని వనజ, జి.ఓబులేసు, జల్లి విల్సన్, జి.ఈశ్వరయ్య, డి.జగదీష్, కెవివి.ప్రసాద్, కామేశ్వరావు, డేగ ప్రభాకర్, దుర్గాభవాని, విమల, సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, కృష్ణ చైతన్య, చలసాని రామారావు, బి.కొండలరావు, బండి వెంకటేశ్వరావు, జమలయ్య, కుంద్రపు రాంబాబు, వి.కొండలరావు పాల్గొన్నారు.



ర్యాలీగా వెళుతున్న సిపిఐ నాయకులు

తపాలా ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

టార్గెట్ల పేరుతో అధికారుల వేధింపులను వ్యతిరేకిస్తూ స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం దగ్గర ఉద్యోగులు సోమవారం నిరసన చేపట్టారు. తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి కొండబాబు మాట్లాడుతూ సోమవారం నుంచి 23వ తేదీ వరకు అశాస్త్రీయమైన టార్గెట్లకు వ్యతరేకంగా నిరసన కార్యక్రమాలు చేయనున్నట్టు తెలిపారు. తపాలా ఉద్యోగులపై ఆచరణ సాధ్యం కాని టార్గెట్లు విధిస్తున్నారని, ఇంతక ముందు కేవలం మార్చి నెలకు మాత్రమే పరిమితమైన టార్గెట్లు, ఇప్పుడు సంవత్సరం మొత్తం టార్గెట్స్ విధించి ఉద్యోగులను వేదింపులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రతి రోజూ ఏదోక పేరుతో టార్గెట్స్ విధించటం అధికారులు మానుకోవాలని ఆయన హితవు పలికారు. అనంతరం పోస్టల్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు.



ఆందోళన చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

కార్టూ'నిజం'



ఛార్జీల పెంపు... మన బాధ్యత కద్సార్..!!!

జిల్లా పరిధిలో రెండు పోలింగ్ కేంద్రాలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక సంస్థల ఎన్నికలకు చెందిన తూర్పు గోదావరీ జిల్లా పరిధిలో రాజమండ్రి, కొవ్వూరు డివిజన్ పరిధిలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా దావాలు, అభ్యంతరాల పరిష్కారం, డూప్లికేట్, సందేశాత్మక ఓట్లు, బ్యాలెట్ బాక్సులు, ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, కాకినాడ, ఏలూరు జిల్లా కలెక్టర్‌తో స్థానిక సంస్థల ఎన్నికలకు చెందిన ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆయా డివిజన్ల పరిధిలో ఉన్న కొవ్వూరు, రాజమహేంద్రవరం పట్టణ తహశీల్దార్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో స్థానిక సంస్థల కోటాలో 168 ఓట్లు, ముగ్గురు శాసన సభ్యులు, ఒక ఎంపి ఓటు హక్కు కలిగి ఉన్నట్లు తెలిపారు. కొవ్వూరు డివిజన్‌లో 242 ఓట్లలో ముగ్గురు ఎంఎల్‌ఎలు ఓటు హక్కు కలిగి ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సజావుగా నిర్వర్తించే చర్యల్లో భాగంగా ఎంసిసి, ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు, అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రబాబుకు పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలం వెలగదుర్రుకు చెందిన టిడిపి నాయకుడు పాతూరి నరేంద్రబాబు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో టిడిపి నిడదవోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు సోమవారం ఆయనను పరామర్శించారు. ఆయన వెంట రవీంద్రరాజు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో గోదావరి నదీ గర్భంలో అక్రమంగా చేస్తున్న ఇసుక తవ్వకాలపై చినకొండేపూడికి చెందిన సామాజిక కార్యకర్త చిడిపి నకుల సురేష్ ప్రధాన మంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఆయన కొంతకాలంగా అక్రమ తవ్వకాలపై పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పత్రికా సమావేశంలో సురేష్ మాట్లాడుతూ జాతీయ గ్రీన్ ట్రిబ్యూనల్ అదేశాలకు వ్యతిరేకంగా భారీ యంత్రాలతో, లారీలతో రాత్రీపగలు తేడా లేకుండా యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు సాగిస్తున్నారని చెప్పారు. ఈ అక్రమ ఇసుక తవ్వకాలపై పలుమార్లు స్థానిక అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు.

సలహా మండలి సభ్యునిగా బాలు

ప్రజాశక్తి-కడియం

విశాఖ సెంట్రల్ జైలు సలహా మండలి సభ్యునిగా కడియం మండలం మాధవరాయుడు పాలెంకు చెందిన సాధనాల బాల సత్య సాయినాథ్ (బాలు నాయుడు) నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. అయిదుగురు సభ్యులతో ప్రభుత్వం సలహా మండలి నియమించింది. గతంలో సభ్యునిగా వ్యవహరించిన బాలును తిరిగి నియమించారు.



నివాళులర్పిస్తున్న ఆర్‌టిసి ఉద్యోగులు

వైవి.రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి -గోకవరం

ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు, ఎపి జెఎసి అమరావతి ప్రధాన కార్యదర్శి వైవి.రావు మృతి ఉద్యోగులందరికీ తీరని లోటని ఎంప్లాయిస్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ పైడిమల్ల లక్ష్మణరావు అన్నారు. సోమవారం గోకవరం ఆర్‌టిసి డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన సంతాప సభలో వైవి.రావుకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైవి.రావు ఆర్‌టిసి ఉద్యోగులందరికీ 43 శాతం పేస్కేలు సాధించడంలో, ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అక్కిరెడ్డి కృష్ణ, ప్రగడ ప్రసాద్, శ్రీను, ఆర్‌బి.దొర, దేవుడు శ్రీను, ఫణి, సురేష్, ప్రసాద్, జేమ్స్ పాల్గొన్నారు.

నాణ్యతతో స్పందన అర్జీల పరిష్కారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్పందనలో వచ్చిన అర్జీలను నాణ్యతతో కూడిన విధంగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డిఆర్‌ఒ జి.నరసింహులుతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ఏ ఒక్క అర్జీ రీ ఓపెన్ కాకుండా ఆయా శాఖ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు అందరూ ఆయా శాఖల వారీ స్పందనలో వచ్చిన అర్జీలను వారం చివర రోజున తప్పనిసరిగా పరిష్కారం చేయాలన్నారు. ప్రతిరోజు, అర్జీ వచ్చిన 24 గంటల్లోపు వెబ్‌సైట్ ఓపెన్ చేసి అర్జీని పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో స్పందన కంట్రోల్ యూనిట్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ బాధ్యతగల అధికారులను నియమించాలన్నారు. భూ సమస్యలకు సంబంధించి ఆర్‌డిఒ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. జెకెసి వెబ్ పోర్టల్ కు సంబంధించి బుధవారం స్పందన వర్క్ షాప్ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ మాధవీలత పేర్కొన్నారు. అందుకు అధికారులు స్పందన అర్జీలకు సంబంధించి పూర్తిస్థాయి సమాచారంతో హాజరు కావాలని ఆదేశించారు. సోమవారం ప్రజల నుంచి 149 అర్జీలను స్వీకరించినట్టు చెప్పారు. స్పందన కార్యక్రమంలో డిఆర్‌ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి, డిసిహెచ్ఒ డాక్టర్ ఎం.సనత్‌కుమారి, డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ ఎన్.వసుందర, సిపిఒ కె.ప్రకాష్‌రావు, డిపిఒ పి.జగదాంబ, పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్‌జిటి.సత్యగోవింద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

33/11 కెవి సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం రాజానగరం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫీడర్లకు మంగళవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు విద్యుత్ శాఖ ఇఇ నక్కపల్లి శామ్యూల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 07.30 గంటల నుంచి 09:00 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామన్నారు. రాజానగరం మండలం సూర్యారావపేట, నన్నయ యూనివర్సిటీ, జిఎస్ఎల్, బ్రిడ్జి కౌంటీలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు అందరూ గమనించి సహకరించాలన్నారు.


పిసిపిఎన్‌డిటి యాక్ట్‌పై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రి కాన్సెప్షన్ ప్రి-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్‌పై విద్యార్థులు, యువతలో అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. సోమవారం కలెక్టరేట్ స్పందన హాల్లో పిసిపిఎన్డిటి యాక్ట్ అమలులో భాగంగా జనవరి 24న బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు సోమవారం అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పోటీల్లో బాలికల భాగస్వామ్యం అభినందనీయమని ప్రశంసించారు. వారిలోని సజనాత్మకతను, సమాజం పట్ల బాధ్యత, చట్టాలపై అవగాహన తనను ఎంతో ఆనందానికి గురిచేసినట్టు చెప్పారు. ఆడపిల్లల జీవన స్థితిని మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని అవగాహన చేసుకుని ప్రయోజనం పొందాలన్నారు. ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అన్ని అసమానతలనూ తొలగించడంకోసం వారి హక్కులు, గౌరవం, విలువను పొందేలా చేయడం, లింగ వివక్షపై ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.వసుంధర, డిఇఒ ఎస్.అబ్రహా, ఎన్.సత్యకుమార్ పాల్గొన్నారు.

అందరికీ సమానావకాశాలు అందించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి

సామాజిక, ఆర్థిక అసమానతలను దూరం చేస్తూ అందరికీ సమాన అవకాశాలు అందేలా చూడడం ప్రభుత్వ బాధ్యత అనిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి పేర్కొన్నారు. సోమవారం 'ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం' సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. అర్హులైన వారు సంక్షేమ పథకాలను ఎలా వినియోగించుకోవాలనే విషయాలపై అందరిలో అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అర్హత కలిగి కూడా పథకాల లబ్ధి పొందలేని వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చుని ఆమె తెలిపారు. ఉన్నత విద్యలు, వసతి గృహాలు, ఆహారం, వైద్యం తదితర అవకాశాలను అర్హులైన వారు పొందడం వారి హక్కు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పిఎస్.రమేశ్, కెఎన్.జ్యోతి, వై.సాంబమూర్తి, ఎ.విజయశాంతి, డి.సుభాష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై జనసేన గళం


ప్రజాశక్తి- గోకవరం

జగ్గంపేట నియోజకవర్గంలో జనం కోసం జనసేన కార్యక్రమం సోమవారం 439 రోజులకు చేరుకుందని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. సోమవారం వెదురుపాకలో జనం కోసం జనసేన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 439 రోజులుగా తాను తన భార్య శ్రీదేవితో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటున్నట్టు చెప్పారు.

పంట పొలాల పరిశీలన

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని రంపయర్రంపాలెం, కొత్తపల్లిలో నువ్వుల పంట పొలాలను శాస్త్రవేత్త డాక్టర్ ఎం.చిరంజీవి సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నువ్వుల పంటలో మొలక శాతం, తెగుళ్ళ, పురుగుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. అధిక ఎరువులు వాడడం వల్ల భూమి సారవంతం కోల్పోతుందని తెలిపారు. పచ్చిరొట్ట సాగుపై రైతులు మక్కువ చూపించాలన్నారు.



విద్యుత్ కాంతులతో అలంకరించిన చర్చి

నేటి నుంచి బాలయేసు ఉత్సవాలు

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని దొండపూడి శివారులో కొవ్వాడ కాలువ గట్టుపై ఉన్న బాలయేసు పుణ్యక్షేత్ర ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమవనున్నాయి. ఏటా ఫిబ్రవరిలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రశాంతతకు మారుపేరుగా నిలిచిన ఈ ఆలయాన్ని 20 ఏళ్ల కిందట నిర్మించినట్టు స్థానికులు తెలిపారు. కొండపై నిర్మించిన ఈ ఆలయం పర్యాటక కేంద్రంగా పేరుగాంచింది. ఉత్సవాల సమయంలోనే కాక నిత్యం ఇక్కడకు సుదూర ప్రాంతాల నుండి అనేకమంది వస్తూ ఉంటారు.

నేరాలు ఘోరాలు

గుర్తుతెలియని వాహనం ఢీకొని లారీ క్లీనర్ మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మురారి గ్రామ శివారుణ న్యూ అన్నపూర్ణ హోటల్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని లారీ క్లీనర్ మృతిచెందినట్లు గండేపల్లి ఎస్ఐ గణేష్‌కుమార్ తెలిపారు. సోమవారం తెల్లవారు జాము సుమారు రెండు గంటల సమయంలో కోడిగుడ్ల లోడుతో జంగారెడ్డి గూడెం నుండి కలకత్తా వెళుతున్న లారీ ఆగి, లారీ క్లీనర్ మాదాసు దుర్గా ప్రసాద్ (32) మురారి న్యూ అన్నపూర్ణ హోటల్ ఎదురుగా గల పాన్‌షాప్ వద్దకు వెళ్లేందుకు రోడ్ దాటుతుండగా జగ్గంపేట వైపు నుండి రాజమండ్రి వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడిక అక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించాం. శవపంచనామా జరిపి మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. తణుకు పట్టణానికి చెందిన దుర్గా ప్రసాద్ బావమరిది ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ గణేష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మోటార్ సైకిల్ దొంగ అరెస్టు
28 వాహనాల స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ క్రైమ్

మోటార్ సైకిళ్ల దొంగతనాలుకు పాల్పడుతున్న ఒక దొంగను అరెస్ట్ చేసి రూ.15 లక్షల విలువైన 45 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం వాడపల్లి గ్రామానికి చెందిన కోరాడ వెంకటేశులు పాత నేరస్థుడే గత కొంతకాలంగా ఇతను మోటార్ సైకిల్ దొంగతనాలు పాల్పడుతున్నాడు. వెంకటేశులు చెడు అల వాట్లకు బానిసై సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశతో కాకినాడ, మండపేట, కడియం, రాజమ హేంద్రవరం, తణుకు, ఏలూరు తదితర ప్రాంతాల పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈ వివరాలను ఎఎస్‌పి పి.శ్రీనివాస్ మీడియా వివరించారు.

నలుగురి రిపోర్టర్లపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు

ప్రజాశక్తి-గోపాలపురం

నలుగురు ఎలెక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లపై గోపాలపురం పోలీస్ స్టేషన్లో ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు. మండలంలోని వాదాలకుంట గ్రామానికి చెందిన పాముల నాగేంద్రబాబు హెచ్‌ఎం టివి ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్‌గా పని చేస్తున్నారు. ఇతర ఛానల్లో పని చేస్తున్న సున్నం శ్రీహరి, పథ్వి, ప్రసన్నకుమార్, ఉప్పునపల్లి ప్రసాద్ నాగేంద్రబాబు గురించి తన ఛానల్ యజమాన్యానికి చెడుగా చెప్పారని మనస్తాపానికి గురయ్యాడు. ఇంటి దగ్గర నుంచి వెళ్లిపోయి గోదావరిలో దూకగా దగ్గర్లోని జాలర్లు రక్షించి కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. దీంతో బాధితుడు నాగేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

తల్లి మందలించిందని యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి-తాళ్లపూడి

సెల్ ఫోన్ చూడవద్దని తల్లి మందలించిన కారణంగా యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తాళ్లపూడి మండలంలో జరిగింది. తాళ్లపూడి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తాడిపూడి గ్రామానికి చెందిన ముక్కవరపు సాయి అఖిల (20) తరచూ సెల్ చూస్తున్న కారణంగా తల్లి వెంకటరమణ మందలించింది. దీంతో ఆదివారం సాయంత్రం యువతి గుళికలు మింగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను 108 వాహనంలో ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆసుపత్రి సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాళ్లపూడి ఎఎస్ఐ డివి.ప్రసాద్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ కెవి.రమణ తెలిపారు.

ఇసుక లారీ సీజ్

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఎటువంటి బిల్లులు లేకుండా 18 టన్నుల ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని సీజ్ చేసినట్లు తాళ్లపూడి ఎస్ఐ కెవి.రమణ తెలిపారు. జెపి కంపెనీ ఉద్యోగి డి.ఆనంద్ సోమవారం మండలంలోని గజ్జరం గ్రామం వద్ద జరిపిన తనిఖీల్లో పాత బిల్లుతో ఇసుకను రవాణా చేస్తున్నట్లు గుర్తించి ఫిర్యాదు చేశారన్నారు. దీంతో కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - సీతానగరం

రోడ్డు పనుల నిమిత్తం రాజంపేట నుంచి బొబ్బిల్లంకకు కాంక్రీటు లోడుతో వెళుతున్న లారీ సోమవారం ప్రమాదానికి గురయ్యింది. రాజంపేట రోడ్డు ప్రక్కన ప్లాంట్ నుంచి బయల్దేరిన కాంక్రీటు లారీ మునికూడలిలో రోడ్డు గతుకుల్లో పడి ముందునున్న కుడివైపు చక్రం ఊడిపోయింది. దీంతో భారీ ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. భారీ వాహనాలు పరిస్థితే ఇలా ఉంటే చిన్న వాహనాలపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.

ఆర్‌డిఒ స్పందనలో 15 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఆర్‌డిఒ జె సీతారామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పలు గ్రామాల నుండి సమస్యల పరిష్కారం కోరుతూ 15 దరఖాస్తులు అందజేశారు. ఈ దరఖాస్తులపై ఆర్డీవో సీతారామారావు మాట్లాడుతూ ఈ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించి అర్జీదారులకు తెలియజే యాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. s

ఆలయానికి ఊయల అందజేత

ప్రజాశక్తి-కడియం

ప్రసిద్ధిగాంచిన కడియం శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయానికి బిజెపి నేత ఆకుల శ్రీధర్ రూ.30 వేల విలువైన ఊయల అందించారు. ధర్మకర్తల మండల చైర్మన్ రావిపాటి సత్యనారాయణ మూర్తి, ప్రధాన అర్చకులు అప్పలి శ్రీమన్నారాయణ, ఆలయ ఇఒ వివి.శ్రీనివాస్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, గెడ్డం శివ, వేదాంతం చక్రపాణి, చిక్కాల ఈశ్వరరావు, అధికారి నరసింహారావు, వట్టికూటి మధు, గారపాటి తాతబ్బాయి, బోణం గంగాధర రామారావు, తాడాల వెంకటేష్, పాల్గొన్నారు.

రాజు మృతిపై విచారణ జరిపించండి

- వర్క్ మెన్ కాంపన్సేషన్ యాక్ట్ అమలు చేయాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వాలుతిమ్మాపురం రహదారిలోని పట్టాభి ఆగ్రో పరిశ్రమలో డ్యూటీలో ఉండగా మరణించిన కార్మికుడు రాజు మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐయం డిమాండ్ చేసింది. సోమవారం సిపిఐయం పెద్దాపురం మండల అధ్యక్ష, కార్యదర్శులు గడిగట్ల సత్తిబాబు, దారపు రెడ్డి క్రాంతి కుమార్ లు మాట్లాడుతూ రాజు మృతిపై యాజ మాన్యం వింత వాదనలు చేస్తోందన్నారు. కార్మికునికి కనీసం కంపెనీ నుండి పీఎఫ్, ఈఎస్ఐ కల్పలేద న్నారు. వర్క్ మెన్ కాంపెన్సేషన్ యాక్ట్‌లో ఫ్యాక్టరీ ఇన్స్‌పెక్టర్ కేసు నమోదుచేసి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రమాదాలకు కారణ మవుతున్న కంపెనీలపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. జీరాగంపేటలో కార్మికులు మృతి చెందిన ఘటన మరువకముందే పట్టాభి ఆగ్రో పరిశ్రమలో కార్మికుడు మృతిచెందడం కార్మిక వర్గానికి ఆందోళన కలిగిస్తోందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ వర్క్ మెన్ కాంపెన్సేషన్ యాక్ట్ ప్రకారం మృతుడు గోలిశెట్టి రాజు కుటుంబానికి న్యాయం జరగాలని విజ్ఞప్తి చేశారు. సంఘటనపై పరిశ్రమ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆదిత్యలో అపోలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం నేతృత్వంలో అపోలో సస్ పైస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రిన్సిపాల్ డోలా సంజయ్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. పలు రకాలైన ఆరోగ్య సమ స్యలపై విద్యార్థులకు అవగాహనకల్పించి, రానున్న వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ పిఒ, వాలంటీర్లు పాల్గొన్నారు

పోరాడి ఓడిన ఆంధ్ర జట్టు

- లీగ్ దశలోనే ఇంటి ముఖం
- ఉత్తరాఖండ్ పై పంజాబ్ విజయం
- కొనసాగుతున్న హాకీ పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఉత్తరప్రదేశ్ పై చివరి వరకు పోరాడి ఒక గోల్ తేడాతో క్వార్టర్స్ కు చేరుకుండానే ఆంధ్ర టీమ్ ఇంటి ముఖం పట్టింది. కాకినాడ జిల్లా ప్రాథికార సంస్థ మైదానంలో 13వ ఇండియా సీనియర్ మహిళా జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలు సోమవారం కూడా కొనసాగాయి. పంజాబ్ - ఉత్తరాఖండ్ జట్ల మధ్య పోరు ఆసక్తి కలిగించింది. పంజాబ్ జట్టు ఉత్తరాఖండ్ జట్టుపై రెండు గోల్స్ సాధించి గెలుపు దక్కించుకుంది. చివర వరకు పోరాట పటిమ ప్రదర్శిం చిన ఉత్తరాఖండ్ ఒక గోల్ కూడా సాధించ కుండానే పంజాబ్ చేతుల్లో చిత్తుగా ఓడిపోయింది. ప్రేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా పంజాబ్ జట్టు సరదీప్ కౌర్ ఎంపికయింది. ఉత్తరప్రదేశ్ పై ఆంధ్రప్రదేశ్ జట్టు చివరి వరకు పోరాడి ఇంటి ముఖం పట్టింది. మొదటి అర్ధభాగంలోనే రెండు గోల్స్ సాధించి ఉత్తరప్రదేశ్ పై ఆంధ్ర జట్టు పట్టు సాధించిన తరువాత ఉత్తరప్రదేశ్ ఏకధాటిగా రెండు గోల్స్ వేసి స్కోరును సమానం చేసింది. అయితే ఉత్తరప్రదేశ్ ఇచ్చిన రెండు పెనాల్టీ కార్నర్లను సద్వినియోగం చేసుకోవడంలో ఆంధ్ర టీం విఫలమయింది. మ్యాచ్ ముగిసేందుకు ఒక నిమిషం సమయం ఉందన్న సమయంలో గోల్ కీపర్ ఇచ్చిన స్ట్రోక్‌ను పెనాల్టీ కార్నర్‌గా మలుచుకున్న ఉత్తర ప్రదేశ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచుకుని 3-2 ఆధిక్యత సాధించింది. చివరి అర్ధ నిమిషంలో గోల్ వేసి ఆదిత్య సంపాదించుకున్న ఉత్తరప్రదేశ్ టీం విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు అడుగు పెట్టేందుకు మరొక అడుగు ముందుకు వేసింది. అయితే ఇప్పటివరకు జరిగిన స్కోరు వివరాలను బట్టి నేడు క్వార్టర్స్‌కు ఎవరు వెళ్తారు అనేది తేలనుంది.


ఆంధ్రప్రదేశ్- ఉత్తరప్రదేశ్ టీమ్ ల మధ్య మ్యాచ్

మృత్యువాత పడిన పందుల పరిశీలన

-ప్రజాశక్తి వార్తకు స్పందించిన వెటర్నరీ డాక్టర్ సుప్రియ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో పోలవరం కాలవలో సుమారు 20 పందులు మృత్యువాత పడి ఉండడంపై ప్రజాశక్తి పత్రికలో వచ్చిన కథనానికి వెటర్నరీ డాక్టర్ సుప్రియ స్పందించారు. సోమవారం ఉదయం ఆ గ్రామానికి వెళ్లి పరిశీలించి గ్రామంలో పందులు ఎవరీ అనే వాటిపై ఆరా తీశారు. అయితే ఆ గ్రామస్తులు కొంతమంది పందులు పొలాల్లో చేరి పంట నష్టం చేస్తున్నాయని అందువల్ల అక్కడున్న రైతులు మందు పెట్టడం వల్ల చనిపోయి ఉండవచ్చని వాటిని తీసుకొచ్చి అక్కడ పడేసి ఉంటారని కొంతమంది ఆరోపిస్తున్నారని ఆమె తెలిపారు. పూర్తిస్థాయిలో అవి ఎవరివి దానిపై ఆరా తీస్తున్నామన్నారు. వైరస్ వచ్చి చనిపోయిన పందులను పందులు పెంపకం దారులు పాడేసి ఉండవచ్చని మరికొందరు చెబుతున్నారని తెలిపారు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు దీనిపై సంబంధిత అధికారులు ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆదిత్యలో ప్రాజెక్టు ఎక్స్‌పో

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఒక రోజు ప్రాజెక్ట్ ఎక్స్‌పో ఈవెంట్‌ను నిర్వహించినట్లు విభాగాధిపతి డాక్టర్ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు 40 బందాలుగా పోస్టర్లు, నమూనాతో తమ వినూత్న ఆలోచనలు అద్దంపట్టే విధంగా ప్రద ర్శించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పో ఆద్యంతం విజ్ఞానదాయకంగా సాగింది. కళాశాల సివిల్ విభాగాధిపతి ప్రొఫసర్ నాగసాయి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యా ర్థుల నూతన ఆవిష్కరణలలో అత్యుత్తమ ప్రాజెక్ట్‌లను ఎంపిక చేశారు కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభాగాల డీన్‌లు, హెచ్ఒడీలు, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేట్లపాలెంలో అన్నదానం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెం-పెద్దాడ రోడ్డులో వేంచేసియున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ కమిటీ నాయకులు, గ్రామస్తులు, దాతల సహకారంతో సుమారు 15వేల మందికి మంగళవారం భారీ అన్నదానం నిర్వహించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు మహా అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి రామ్ ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్‌లు గోలి వెంకట్రావు, వల్లూరి శ్రీనివాసు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మోరంపూడి రంగా పాల్గొన్నారు.

వైసిపి హయాంలో ప్రతి కుటుంబానికీ మేలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మేలు చేశారని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గృహ సారధులతో తాళ్లరేవులో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మార్చి 18 నుంచి 25వ తేదీ లోపు జగనన్న చేసిన అభివృద్ధిపై ప్రతి గృహ సారథి 50 నుంచి 55 ఇళ్లప్రచారం చేయాల న్నారు. దీనికి అవసరమైన స్టిక్కర్లు, సామాగ్రి త్వరలో అందజేస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రూ.1200 కోట్లతో 92 శాతం మంది లబ్ధిదారులకు మేలు చేకూర్చా మన్నారు. ప్రతి పథకం మహిళలకే ఇస్తున్నందున ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడంలో మహిళా గృహ సారథులు ముఖ్యపాత్ర వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, వైస్ ఎంపీపీలు ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి లలిత, స్థానిక సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, ఎంపీటీసీలు చిట్టూరి లలిత పద్మ, నంది కోళ్ల శ్రీదేవి, రచ్చ ముత్యాలు, జడ్పి మాజీ చైర్మన్ దున్న జనార్ధన రావు, మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైల్వే ఆస్తుల జోలికి వస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామం సచివాలయం వద్ద సోమవారం రైల్వే రక్షణ దళం ఎస్ఐ పి.రామకృష్ణ, ఎఎస్ఐ వరప్రసాద్‌లు రైల్వే చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడుస్తున్న రైళ్ళపై రాళ్లు రువ్వడం, రైల్వే ఆస్తులు, ప్రాంతాల వద్ద మద్యం సేవించి అమానుషంగా ప్రవర్తించడం సరికాదని, అటువంటి చర్యలకు రైల్వే చట్టాల్లో కఠిన మైన శిక్షలు ఉంటాయన్నారు. పలు అంశాలపై గ్రామస్తులకు వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జి.మేడపాడు గ్రామ సర్పంచి పటాని దేవి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ వైసిపి నాయకుడు మోరంపూడి రంగా, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, ప్రజలు, రైల్వే స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్తుల డిమాండ్లు నెరవేరుస్తాం

ప్రజాశక్తి -రౌతులపూడి:

గ్రామస్తుల డిమాండ్‌లను నెరవేరుస్తామని క్వారీ క్రషర్ యజమానులు, ప్రతినిధులు హామీ ఇచ్చారు. రౌతులపూడి మండలంలోని మల్లంపేట గ్రామంలో సోమవారం ఆ గ్రామ సమీపంలో ఉన్న స్టోన్ క్రషర్ యజమా నులు, క్వారీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో గ్రామస్తులు పలు డిమాండ్లను తెలియజేశారు. రోజు మూడు విడతలగా రోడ్డు వెంబడి వాటరింగ్ చేయాలని. ప్రతి లారీ బాడీ కంటే ఎక్కువ లోడు వేయకూడదని. గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం, 50 అడుగులలోతు కంటే ఎక్కువ రిగ్గింగ్ చేయకూడదని, 2000 అడుగులు కంటే ఎక్కువ బ్లాస్టింగ్ చేయకుండా చూడాలని అంటూ పలు డిమాండ్లను క్వారీ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. తమ డిమాండ్లు ను పరిష్కరించకపోతే గ్రామం మీదగా వాహనాలను తిరగనీయమని గ్రామస్తులు హెచ్చరించారు నెల రోజులలో గ్రామస్తుల డిమాండ్లను నెరవేరుస్తామని క్వారీ క్రషర్ ప్రతినిధులు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సమావేశంలో జడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి. వైసిపి మండల అధ్యక్షుడు శ్రీను, గ్రామ నాయకులు పోలుపర్తి తాతాజీ, శ్రీరాంరెడ్డి శ్రీను. శ్రీరాంరెడ్డి బుల్లబ్బాయి తదితరులు ఉన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వ్యాపార అవసరాలకు రుణాలు పొందిన మహిళలు ఆ సొమ్మును జీవనోపాధి నిమిత్తం వెచ్చించి కుటుంబ ఆదాయం పెంపొందించు కోవాలని జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత అన్నారు. సోమవారం ఆమె మహిళ సమాఖ్యకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మహిళ మండలి సమాఖ్య పనితీరు గురించి సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. గ్రామ సంఘ సహాయకులను కలసి, వివిధ రంగాల్లో మహిళల ఎదుగుదలను ప్రోత్సహిం చాలని సూచిం చారు. ఈ సమావేశంలో అధ్యక్షురాలు పి.లక్ష్మి, సెక్రటరీ పద్మావతి, కోశాధికారి యు.సుబ్బలక్ష్మి, ఎపిఎం రత్నకుమార్, సిసిలు శేషారత్నం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కెవిఎస్ కళాశాలలో టిబి పక్షోత్సవాలు

ప్రజాశక్తి- గోకవరం

గోకవరం కెవిఎస్ డిగ్రీ కళా శాలలో టిబి పక్షోత్సవాల్లో భాగంగా ఎంపిహెచ్‌ఇఒ వైయస్ రాయుడు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ పివి.ప్రసాద్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజల్లో వ్యాప్తి చెందుతున్న కొన్ని రోగాలు ఏ విధంగా గుర్తించాలో వివరించారు. నిమోనియా సంబంధమైన వ్యాధులు టిబిలోకి దించకుండా ఏ విధంగా గుర్తించాలనే అంశంపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం కోసం వైద్య ఆరోగ్య శాఖ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. టిబి లక్షణాలు, పరీక్షలు, ప్రభుత్వాసుపత్రిలో అందించే సేవలు, చికిత్స వివరాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీనివాస్, అధ్యాపకులు బాబూరావు, అబ్బులు, రాంబాబు, ఆరోగ్య సిబ్బంది పవన్, రమణ విద్యార్థులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న స్థానిక శాటిలైట్ సిటీకి చెందిన ఆటో డ్రైవర్ రాజేష్ దంపతుల కుమార్తె సిహెచ్.మాధురికి వైద్య చికిత్స నిమిత్తం రూ.15 లక్షలు అందజేసినట్టు కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ మాధవీలతను మాధురి తల్లితండ్రులు సిహెచ్.రాజేష్, చందన భాను కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ చిన్నారి వైద్య ఖర్చుల కోసం ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షలు, సిఎంఆర్‌ఎఫ్ కింద రూ.5 లక్ష తో పాటు వైద్య చికిత్స అనంతరం మరో రెండు లక్షలు అందిస్తామన్నా. ప్రతినెలా రూ.10 వేలను పెన్షన్‌గా అందిస్తున్నట్టు చెప్పారు.